విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, ఏప్రిల్ 2024

రాహుల్ ప్రధాని అయితే ఏపీకి పదేళ్ల ప్రత్యేక హోదా

- అహంకారానికి, ఆత్మాభిమానానికి పోటీ జరుగుతోంది
- మంచితనానికి మద్దతు తెలపండి
- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదేళ్ల రాక్షస పాలన సాగించిన జగన్ అహంకారానికి, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ఆత్మాభిమానానికే పోటీ జరుగుతోందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం మడకశిర పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార ఆమే మాట్లాడుతూ ఐదేళ్లుగా జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నప్పటికీ రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరాన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మన రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఏపీకి పదేళ్ల ప్రత్యేక హెూదా వస్తుందని, లేదంటే ప్రత్యేక హెూదా అన్న మాటే మన రాష్ట్రంలో ఎక్కడ వినపడకుండా పోతుందని ప్రజలకు వివరిం చారు. మన ప్రభుత్వం వస్తే ప్రతి ఇంటికి ప్రతినెల రూ.8333 లు అందిస్తామని దీంతో ఏడాదికి ప్రతి ఇంటికి లక్ష రూపాయల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో ఐదేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని దోచుకొని దాచుకోవడమే తప్ప వీళ్ళిద్దరూ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే కాంగ్రెస్ రాజన్న పాలన మళ్లీ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, స్కూల్లు డిగ్రీ కళాశాలలు తెచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందన్నారు. మడకశిర ప్రాంతాన్ని మాజీ మంత్రి రఘువీర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేశారని ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే, పాలకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన పాపాన లేదని, మడకశిర ప్రాంతం అభివృద్ధి చెందా లంటే కూటమి అభ్యర్థి అయిన సుధాకర్‌ని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాటమయ్య, సీపీఐ(ఎం) సెక్రటరీ ఇంతియాజ్, సీపీఐ జిల్లా నాయ కులు మహదేవ, చంద్రశేఖర్ రెడ్డి, దాదా పీర్, రాము, సీపీఐ(ఎం) నాయకులు వీరేష్ పాల్గొన్నారు.

కార్మికులకు అగ్నిమాపక నివారణపై శిక్షణ తప్పనిసరి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సహాయ అగ్నిమాపకాధికారి కెపి లింగమయ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంజీఎం స్ప్రింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంజీఎం పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్న వారికి అగ్నిమాక నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ముందస్తుగా అగ్ని ప్రమాద జరిగినప్పుడు ఏ విధంగా వాటిని నివారించడానికి యాజమాన్యం తగిన శిక్షణ తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. పెట్రోల్ బంక్ ఉండే ప్రదేశాల్లో అక్కడ వెళ్లేవారు సెల్‌ఫోన్ ద్వారా సంభాషించరాదన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు, ఏజెన్సీ సభ్యుల చేత సిలిండర్ లో నుంచి అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా దాన్ని ఆర్పి వేయాలో డెమో ద్వారా తెలియజేశారు. అనంతరం అగ్నిమాపక నివారణ అవగాహన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది బి.వెంకటేశ్వర్లు ఎల్ఎఫ్, ఎఫ్ఎంలు కే అనిల్ కుమార్, ఎ.వంశీకృష్ణ, డి.రవి శంకర్ నాయక్, డి.శివతేజ, కార్మికులు, ఏజెన్సీ సభ్యులు పాల్గొన్నారు.

బండారు శ్రావణిశ్రీ నామినేషన్ దాఖలు..

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం శింగనమల నియోజకవర్గం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజే మొదటి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. బండారు కిన్నెరశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, పొడరాల్ల రవీంద్ర, లాయర్ ఈశ్వర్ రెడ్డి, జేసీ బాబు పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్ తరపున నామినేషన్ దాఖలు...

విశాలాంధ్ర-ఉరవకొండ: సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన మొదటి రోజు గురువారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తరఫున ఆయన సతీమణి పయ్యావుల హేమలత నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఉరవకొండ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశవ్ కుమారుడు తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈనెల 24వ తేదీన కేశవ్ మరో సెట్ నామినేషన్లు జన సమీకరణతో వచ్చి వేయనున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో తహసీల్దార్ కార్యాలయ ఆవరణ పరిసర ప్రాంతాల్లో అధికారులు పెద్ద సంఖ్యలో బందోబస్తును ఏర్పాటు చేశారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డి తరపున నామినేషన్...

విశాలాంధ్ర - తాడిపత్రి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తరఫున వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ రాంభూపాల్ రెడ్డికి అందజేశారు. వైసీపీ మైనార్టీ నాయకుడు ఫయాజ్ బాష, రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి, నాయకుడు రాఘవేంద్ర రెడ్డిలు పాల్గొన్నారు.

జల్దీ కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం పరిధిలోని గొడిసిలపల్లి గ్రామంలో శ్రీ రామ నవమి సందర్భంగా గ్రామస్తులు ఆంజనేయ స్వామికి జల్దీ నిర్వహించారు. ఆంజనేయ స్వామి జల్దీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకొన్నారు. అన్నదాన ప్రసాదాలు సమాకూర్చిన బండి రామక్రిష్ణ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమమును మెట్టు విశ్వనాథ్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ బండి రామక్రిష్ణ రెడ్డి, వైసీపీ శ్రేణులు బండి బీమారెడ్డి, పక్కిర్ రెడ్డి, ఆర్.రామాంజినేయులు, మర్తల తిప్పేస్వామి, ఆర్ రమేష్, ముక్కల సుధాకర, కె.నవీన్, రూపేష్, కె.రాము నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో గురువారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగ రంగయ్య, వైద్య సిబ్బంది వడదెబ్బ గురించి గ్రామస్తులుకు అవగాహన కల్పించారు. ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదని అలా తిరిగిన వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని వివరించారు. నేరుగా ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వలన శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోవడం శరీరం నిర్జలీకరణకు గురై వడదెబ్బ తగులుతుందని అధికజ్వరం తలనొప్పి మగతగా ఉండడం అధిక దాహం వేయడం తూలుతూ నడవడం లాంటి లక్షణాలు ఉంటాయని ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వడదెబ్బగా భావించి వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి వాళ్లంతా తడుగుడ్డతో తుడుస్తూ తాగగలిగితే నీరు లేదా ఓఆర్ఎస్, ద్రావణం త్రపుతూ వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రియ, హెబ్సిబా, అనూష, భగవాన్ దాస్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలు తగ్గించడంలో ఆశా కార్యకర్తలు కీలకం



విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: మాతా, శిశు మరణాలు తగ్గించడంలో ఆశా కార్యకర్తలు కీలకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి, డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ పి.యుగంధర్ తెలిపారు. గురువారం ఆశ నోడల్ ఆఫీసర్స్ అందరికి రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐవో హాజరై కిల్కరి మొబైల్ అకాడమీ కి సంబంధించి గోడపత్రాలను రిలీజ్ చేయడం జరిగింది. ఆశ నోడల్ ఆఫీసర్స్ ని ఉద్దేశించి డి ఐ ఓ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. నవజాత శిశువుల గృహ సందర్శన చేసి కిట్లను ఉపయోగించి పిల్లల ఆరోగ్య పరిరక్షణ చేయాలన్నారు. ఈ ఆశ యాప్ ఆశా కార్యకర్తలు, ప్రతిరోజు లాగిన్ అయ్యి, సర్వీసెస్ అన్ని ఈ ఆశ యాప్‌లో ప్రతిరోజు అప్డేట్ చేయువలెనని తెలిపారు. కిల్కరి సర్వీసెస్ గురించి గర్భిణులకు బాలింతలకు విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. కేఎంపి రీజినల్ ప్రోగ్రాం అధికారి కీర్తి, డీసీఎం శ్రీరాములు, హేమలత, ఆశ నోడల్ ఆఫీసర్ హాజరయ్యారు.

సంక్షేమం, అభివృద్ధి కావాలంటే టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర-యాడికి: యాడికి, తెలుగుదేశం సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం ముమ్మ రంగా ప్రచారం నిర్వహించారు. ముందుగా వరసిద్ధి వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కాలనీ నారాయణస్వామి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ, టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథ కాలను ప్రజలకు వివరిస్తూ. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను టీడీపీ, జనసేన బిజెపి, నాయకులు అభ్యర్థించారు. మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, బిజెపి తాడిపత్రి కో కన్వీనర్ పొట్టే గంగాధర్, బీసీ సెల్ అధ్యక్షుడు తిరం పురం నీలకంఠ, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారా యణ, మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, సెల్ పాయింట్ చాంద్ బాషా, హల్దీ సులేమాన్, కరెంట్ రహమతుల్లా, ఫిరోజ్ బాష, గండికోట లక్ష్మణ్, ఐటిడిపి అధ్యక్షుడు నరసింహ చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి చౌదరి, గన్నె రమేష్, రాజు, గన్నెశివ, మాయ కుంట్ల నారాయణ స్వామి, పామిశెట్టి గోపి, లక్ష్మణ్ నాయక్, ఎమ్మార్పీఎస్ నరసింహులు, మహిళా విభాగం పత్తికొండ అరుణ, నిట్టూరు సర్పంచ్ ఈశ్వరమ్మ, బట్ట అనిత, పెయింటర్ విజయ్, అలవ కొండా చందు, పూల తోటరవి, బోయ పాండు, కోదూరు నీలకంఠారెడ్డి, పత్తికొండ బాలు, తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానికుడిని, అందుబాటులో ఉంటా.. ఆధరించండి

విశాలాంధ్ర -శింగనమల: ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారని ఒకసారి అవకాశం ఇవ్వండని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు ప్రజలను కోరారు. నార్పల మండలం గడ్డంనాగేపల్లి, వెంకటాంపల్లి, మద్దలపల్లి, నాయనపల్లి, నడిమి దొడ్డి గ్రామాలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సైపుల్లా బేగ్‌లతో కలసి వీరాంజనేయులు ప్రచారం చేపట్టారు. అడుగడుగునా గ్రామాల్లో ఆత్మీయంగా హారతులతో ఘన స్వాగతం పలికారు, ఇంటింటికీ వెళ్లి అవ్వా తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఐదేళ్ల పాలనలో చేసిన సంక్షేమాన్ని ఆయా కుటుంబాలకు వివరించారు. స్థానికుడిగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటా మంచి అభివృద్ధి చేస్తా నియోజకవర్గం అభి వృద్ధి కోసం పాటుపడతానని, రానున్న ఎన్ని కలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లని అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఓట్ల కోసం అపద్ధపు హామీలతో వస్తున్నారన్నారు. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే టిడిపి హయంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాసేవారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతుల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులు

- లబోదిబోమ్మంటున్న రైతులు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులను బ్యాంకు అధికారులు అసలు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోమంటున్నారని, నేటి కరువు పరిస్థితుల్లో వడ్డీ అసలు చెల్లించలేకపోతున్నారని, కరువు కాటకాలతోపంటలు పండక పెట్టిన పెట్టుబడి చేతికందక అవస్థలు పడుతున్నారని, కెనరా బ్యాంక్ అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేయాలని వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్వి నారాయణ వివిధ గ్రామాల రైతులు బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్వి నారాయణ మాట్లాడుతూ, రైతులు తీసుకున్న రుణాలను అసలు వడ్డీ కట్టమని ఒత్తిడి చేస్తుంటే బ్యాంకు దగ్గర ఉన్న వడ్డీ వ్యాపారుల వద్దఒక లక్షకు రెండు, మూడు రోజులకు కమిషన్ 4,5 వేల రూపాయలు ప్రకారము వడ్డీకి తీసుకొని రైతులు రుణాలు రెన్యువల్ చేస్తున్నారని, బ్యాంకు దగ్గర ఉన్న వడ్డీ వ్యాపారులను బ్యాంకు సిబ్బంది ప్రోత్సహిస్తూ, అరికట్ట లేకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకర్లు రైతులను ఒత్తిడి పెట్టడం ద్వారా వడ్డీ వ్యాపారస్తులు అదునుగా భావించి సొమ్ము చేసుకుంటున్నారని, వడ్డీ వ్యాపారులను బ్యాంకు అధికారులు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. బ్యాంకు దగ్గర దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.శివ శంకర్ రెడ్డి, రామ మోహన్ రెడ్డి, గోపాల్, వి.నారాయణస్వామి దఫేదార్ సూర్యనారాయణ, రాము, చిన్న కమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ వివరణ : ఈ విషయమై పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు అనుకూలంగా ఉండే విధంగా చూస్తానన్నారు.

ఎన్నికలలో గెలిచేందుకు పయ్యావుల కేశవ్ కుట్రలు



విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకుడ నియోజకవర్గంలో ఈసారి జరిగే ఎన్నికల్లో ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలవాలని పయ్యావుల కేశవ్ కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నాడని బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి రమణ ఆరోపించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి కేశవ్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉరవకొండ పట్టణంలో లక్ష్మీనరసింహ కాలనీలో టిడిపి బూత్ కన్వీనర్ నాగభూషణం సర్వే పేరుతో వచ్చిన సంతోష్ అనే వ్యక్తి తో కలిసి ఓటర్లు వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ వైసీపీ నేతలు సదరు వ్యక్తులను ఉరవకొండ పోలీసులు స్టేషన్లో అప్పగించామన్నారు. బీఎల్వోలు చేయాల్సిన పని ఎందుకు చేస్తున్నారని, అంతేకాక ఓటర్ల ఫోన్ పే నెంబర్లు ఓటిపి నంబర్లు అడుగుతున్నారని, ఇది ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. కచ్చితంగా ఇది ఓటర్లను ప్రోలోపెట్టిందికే సర్వే పేరుతో వచ్చారని ఆయన చెప్పారు. గతంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కేశవ్ చీరలను పంపిణీ చేశారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో పయ్యావుల కేశవ్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అతనిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ ఐటీ వింగ్ అధ్యక్షులు సత్యం రెడ్డి, పార్టీ నాయకులు వన్నప్ప, ఎర్రిస్వామి రెడ్డి పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పశువుల కొట్టం దగ్ధం

విశాలాంధ్ర-పామిడి : మండలంలోని రామగిరి ఎగువ తాండాలో బుధవారం రాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల పసువుల కొట్టంతోపాటు అందులోవున్న పసువులు సామాగ్రి, పశువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఎగువ తాండాకు చెందిన రాక్రే నాయక్ తాను నివాసమున్న ఇంటీ ఎదుటపసువులకు కొట్టం వేసుకుని, అందులో ఎద్దులు, గొర్రెలు, మేకలు కట్టేస్తుండే వాడు. అందులోనే వ్యవసాయ పనిముట్లను సైతం ఉండేవాడు. బుధవారం అర్ధరాత్రివేల పసువుల కొట్టం విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైందని బాధితులు రాక్రే నాయక్, అతని భార్య లక్ష్మక్క ఆవేదన చెందారు. ప్రభుత్వ అధికారులు రూ.3.30 లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. సాటి మనిషికి సహాయం చేయడం మానవ ధర్మంగా బావించి, దిగువ తాండాకు చెందిన డిప్యూటి కలెక్టర్ ఆర్.కృష్ణా నాయక్ సోదరుడు రమేష్ నాయక్ రూ.5 వేలు బాధితులకు అందజేశారు. రామగిరి ఆనంద్, సుదర్శన్ బాబు, వెంకటప్ప నాయుడు, వడ్డే రంగన్న, మల్లికార్జున, రమేష్ దేవలానాయక్,రాజునారక్, గౌడు లక్ష్మన్ నాయక్‌లు తదితరులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా : స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి



విశాలాంధ్ర-రాప్తాడు: అన్ని విధాల వెనుకబడిన రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కనగానపల్లిపల్లి మండలం రాంపురం గ్రామానికి చెందిన ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెషర్ సాకే రాజేష్ అన్నారు. రాప్తాడు తహశీల్దార్ కార్యాల యంలో గురువారం రాప్తాడు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు రుద్రంపేట బైపాస్ నుంచి రాప్తాడు వరకు భారీ వాహన శ్రేణితో వచ్చి నామినేషన్ వేశారు. రాప్తాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంత బాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు మండలాల్లో టీడీపీ, వైసీపీలకు గట్టి పోటీనిచ్చేందుకు గ్రామాల్లో తిరుగుతూ కులమతాలు, రాజకీయాలకతీతంగా నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేశానన్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయినా పట్టు వదలకుండా ఉన్నత చదువులు చదివి ఒక స్థాయికి ఎదిగానన్నారు. సమాజంలో ఉన్న కష్టనష్టాలను ప్రత్యక్షంగా చూశానని.మ కష్టాల విలువ తెలుసు కాబట్టే సమాజంలో అట్టడుగు స్థాయివారికి తన వంతు సాయం చేస్తున్నానన్నారు. రాప్తాడును నెంబర్ వన్ నియోజకవర్గం చేయాలని అనుకుంటున్నానని, ఇది సాధ్యం కావాలంటే పరిటాల సునీత పోయారు. ప్రకాష్ రెడ్డి పోవాలి రాజేష్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగుతున్నానన్నారు. ప్రేమతో 12 అనే మేనిఫెస్టోతో గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ తాను చేసే సంక్షేమ అభివృద్ధిని వివరిస్తున్నానన్నారు. నాలాంటి వ్యక్తి రావాలని ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తున్నారన్నారు. గత నాలుగన్నారేళ్లుగా తాను చేసిన సేవా కార్యక్రమాలను దగ్గరుండి గమనించారన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పెద్ద కంపెనీల ద్వారా నిధులు కూడా తీసుకొచ్చి ఇంకా అభివృద్ధి చేయవచ్చన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసీపీ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా గెలిచిన పార్టీకి మద్దతు ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి సాధ్యమైనన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతపై గురువారం ఉరవకొండలో అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ఎంపీడీవో అమృత రాజు ఆధ్వర్యంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకుని పట్టణంలో చైతన్య ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ చంద్రమౌళి, గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేయడమే ధ్యేయం..

విశాలాంధ్ర-పామిడి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరామిరెడ్డి అల్లుడు మంజునాథ్ రెడ్డి ఎంపిపి మురళీమోహన్ రెడ్డి, వైసీపీ పట్టణ కన్వీనర్ జోజోడెకుమార్ 3,4వార్డుల్లో ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు గూర్చి క్లుప్తంగా వివరిస్తూ అందని పథాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. 3వ వార్డు ప్రజలు మాట్లాడుతూ వర్షాకాలం వస్తే కాలనీలోనికి రావడానికి వీల్లేకుండా వుండేదని విద్యుత్ దీపాలు లేక 25 సంవత్సరాలు చీకటి బ్రతుకులు గడిపామని, జగనన్న ప్రభుత్వం వచ్చాక కాలనీఅంతటా సీసీ రోడ్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని వికె.ఆదినారాయణ రెడ్డి కాలనీ వాసులు ఏకధాటిగా ఫ్యాను గుర్తుకే ఓటువేస్తామన్నారు. రజాక్, నీలూరుహరినాథరెడ్డి, సుధాకర్,బొట్టు రామచంద్రయ్య, బెనకల రామిరెడ్డి,రంగన్న సూరి తదితరులు పాల్గొన్నారు..

నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు



విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో సిఐలు మునిస్వామి నరేందర్ రెడ్డి రామకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రాప్తాడు నామినేషన్ కేంద్రం వద్ద పోలీసులు పకడ్బంధీగా బందోబస్తు చేపట్టారు. నామినేషన్ కేంద్రంలోకి వెళ్లొచ్చేందుకు ఎంట్రెన్స్, ఎగ్జిట్ ల కోసం ఆర్ ఓ కార్యాలయం చుట్టూ వంద మీటర్ల పరిధిలో ఏర్పాటు చేసిన పాయింట్లలోని బందోబస్తును పరిశీలించారు. సదరు పాయింట్ల నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వెళ్లేందుకు అభ్యర్థితో కలిపి ఐదుగురికి మాత్రమే అనుమతి ఇచ్చారు. జిల్లా ఎన్నికల అధికారుల ఉత్తర్వులు మరియు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామన్నారు.

పిడుగుపాటుకు యువకుడు మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చాబాల గ్రామంలో గురువారం పిడుగుపాటుకు గురై వినోద్ (23) అనే యువకుడు మృతి చెందాడు. పొలంలో పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో పిడుగుపాటుకు గురైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే వినోద్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు మృతునికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆశీర్వదించండి.. పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని కృష్ణాపురం జీరో రోడ్‌లో గురువారము కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డిలు ఇంటింటికి తిరుగుతూ కూటమికి ఓటు వేయాలని ప్రజల్ని అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు చాగల్లు రిజర్వాయర్ నుండి పట్టణానికి త్రాగునీరు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం ద్వారా శాశ్వత జీవోను అమలు చెప్పారు. అంతేకాకుండా పట్టణంలోని అండర్ డ్రైనేజ్ మురుగునీటి సమస్య, వీధి దీపాల సమస్య, రోడ్ల సమస్య తదితర ప్రజా సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కే నరసింహచారి, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జేసీ అభిమానులు పాల్గొన్నారు.

భారీ గాలికి నేలకొరిగిన చెట్టు

విశాలాంధ్ర -బొమ్మనహాళ్: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గురువారం భారీ గాలివీచి, కొద్దిపాటి వర్షం పడింది. ఉంతకల్లు క్రాస్ సమీపంలో బళ్లారి, కళ్యాణదుర్గం రహదారిపై భారీ చెట్టు గాలికి నేలకొరిగింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నేలకొరిగినచెట్టును తొలగించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, ఏప్రిల్ 2024

షర్మిలమ్మలో రాజశేఖర్ రెడ్డి రూపాన్ని చూసి, తరించిన జనం

విశాలాంధ్ర-గుడిబండ : మడకశిర పట్టణంలోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్కిల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలమ్మ సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో భాగంగా మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి కరికెర సుధాకర్ తో కలిసి ఎన్నికల శంఖారావం పూరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,రాయలసీమ ప్రాంతానికి ఎన్నో రకాలుగా అభివృద్ధి చేశారని అలాగే హంద్రీనీవా కాలువల ద్వారా ప్రతి చెరువుకు నీళ్లు అందించి రైతుల ముఖంలో చిరునవ్వు చూడాలనే సంకల్పంతో అప్పటి మంత్రి ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు మీ అభిమాన నాయకుడు డాక్టర్.నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి వారి వారి కార్యకర్తలకు నాయకులకు దోచి పెట్టారె తప్ప ఏమాత్రం రాష్ట్ర అభివృద్ధి చెందలేదని బిజెపి పార్టీ గత పది సంవత్సరాలు ముందు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రకటిస్తామని చెప్పి నేటి వరకు ప్రత్యేక హెూదాపై మాట మారుస్తుందని అలాంటి పార్టీలతో జగన్ రెడ్డి చంద్రబాబు ఇద్దరు తొత్తులుగా మారారు అన్నారు.బిజెపి రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థి కానీ ఒక ఎంపీ అభ్యర్థి కానీ గెలవలేకపోయిందని అలాంటి పార్టీలతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని ఇంకా జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మభ్యపెట్టడానికి సిద్ధం సభ ద్వారా సింహం సింగల్ గా వస్తుంది మేమంతా సిద్ధమనే కార్యక్రమంతో ప్రజల మధ్యనే కాలయాపన చేస్తూనే బిజెపితో దాగడు మూతలాడుతున్నాడని అన్నారు.ఏదైనాప్పటికీ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలమ్మ చూసేందుకు మడకశిర ప్రాంతంలోని ప్రజానీకం పుట్టింది.షర్మిలమ్మ లో రాజశేఖర్ రెడ్డి రూపాన్ని చూసి తరించిన జనం ఇప్పటికైనా రాజశేఖర్ రెడ్డి వారసత్వంతో కాంగ్రెస్ పార్టీ పూర్వం తీసుకొచ్చి రాష్ట్రంలో దేశంలో ప్రజలకు అనేకమైన సంక్షేమ పథకాలు అందిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో వైయస్సార్ అభిమానులను చూసి షర్మిలమ్మ భావోద్వేగానికి లోనయ్యారు వేలాదిమంది రాజశేఖర్ అభిమానులు షర్మిలమ్మకు జేజేలు కొడుతూ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలంటూ కేరింతలు వేశారు.మొత్తానికి కాంగ్రెస్ పార్టీ నాయకులలో షర్మిలమ్మ రాకతో జోష్ నింపినట్లు అయిందని పార్టీ శ్రేణుల్లో ఆనందచాయాలు కనిపించాయన్నారు. గంగలవాయిపాళ్యం ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరసింహమూర్తి, హిందూపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేటి శ్రీధర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, వేదిక పైన రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.కాటమయ్య, మడకశిర ఐదు మండలాల కన్వీనర్లు మంజునాథ్, నాగరాజు, గురుమూర్తి, గౌడప్ప, లోకేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన నామినేషన్‌లు : రిటర్నింగ్ ఆఫీసర్

విశాలాంధ్ర-ధర్మవరం: సార్వత్రిక ఎన్నికలు మే 13వ తేదీన ఉన్నందున, ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని రిటర్నింగ్ ఆఫీసర్ ఎం. వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నామినేషన్లు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో ఉండదు అని తెలిపారు. నామినేషన్ను వేసేవారు 4 సెట్లు వేయవచ్చునని తెలిపారు. అభ్యర్థితో పాటు మొత్తం ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల అభ్యర్థులకు హెల్ప్ అండ్ డెస్క్ సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ డిస్క్ ద్వారా నామినేషన్ లో ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్‌కు ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ పరిశీలన ఈనెల 26న ఉంటుందని, నామినేషన్ ఉపసంహరణ 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపల వరకు అవకాశం ఇవ్వబడుతుందని తెలిపారు. మొదటి రోజు నామినేషన్‌ను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సమర్పించడం జరిగిందని తెలిపారు.

నేడు నామినేషన్ వేయనున్న బాలయ్య

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురంలోని తన నివాసానికి నందమూరి బాలకృష్ణ గురువారం చేరుకున్నాడు. టీడీపీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప కుటుంబ సభ్యులు తోపాటు టీడీపీ నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్య లో స్వాగతం పలికారు. నందమూరి బాలకృష్ణ నేడు తన నామినేషన్ దాఖలు చేస్తారని, సాయంత్రం నియోజకవర్గం వ్యాప్తంగా ఉమ్మడి కూటమి ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి రోడ్ షోలో నందమూరి బాలకృష్ణ పాల్గొంటా రని, ఉమ్మడి కూటమి సభ్యులు తెలిపారు. ఉమ్మడి కుటుంబ అభ్యర్థి నంద మూరి బాలకృష్ణ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. హిందూపురం నియోజకవర్గ శాసన సభ్యులుగా మూడోసారి హ్యాట్రిక్ సాధించబోతున్న నందమూరి బాలకృష్ణ నామినేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి నామినేషన్ కార్యక్రమం విజయ వంతం చేయాలని పేర్కొన్నారు. నేటి సాయంత్రం నాలుగు గంటల నుండి సుగూర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి స్వామివారి ఆశీస్సులు పొంది ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, ర్యాలీగా రోడ్ షోలో బయలుదేరి బెంగళూరు రోడ్ మీదుగా వాల్మీకి సర్కిల్ చిన్న మార్కెట్ మెయిన్ బజార్ మీదుగా గాంధీ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ రోడ్ షో జరుగుతుందని అక్కడ బహిరంగ సభలో నందమూరి బాలకృష్ణ మాట్లాడుతారని వారు తెలిపారు.

బటన్ నొక్కినా.. నగదుపడని విద్యా దీవెన

విశాలాంధ్ర-ధర్మవరం: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కొరకు బటన్ నొక్కిన నగదు విద్యా దీవెన ద్వారా పడలేదని పెండింగ్లో ఉన్న ఆ డబ్బులను వెంటనే విడుదల చేయాలని పీఎస్‌యూ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర, సుబ్బరాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ ఫార్మసీ నర్సింగ్ ఐటిఐ కళాశాలలో లక్షలాదిమంది విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారని వీరందరికీ అక్టోబర్ నుంచి డిసెంబర్ మాసం వరకు త్రైమాసిక మాసాలకు విద్యా దీవెనలు 78 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లు మార్చి ఒకటవ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రకటించిన కూడా, ఇంతవరకు ఆ డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేకపోవడం దారుణమని తెలిపారు. నేడు ఆ డబ్బులు లేకపోవడంతో విద్యార్థులు అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా కళాశాల యాజమాన్యం ప్రభుత్వం ఇచ్చే ఫీజులతో మాకు సంబంధం లేదు కళాశాల నిర్ణయించిన ఫీజులు మొత్తం చెల్లించాలంటూ నోటీసులు జారీ చేయడం నిజంగా బాధాకరమని వారు తెలిపారు. బటన్ నొక్కి 49 రోజులు గడువు ముగిసిన కూడా ఫీజులు అందకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, కళాశాల యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక చాలామంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడు తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, విద్యార్థులకు నిధులను వెంటనే విడుదల చేసి, ఆదుకోవాలని తెలిపారు. నాయకులు హరి, అయ్యన్న, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీ వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర-తలుపుల: మేజర్ పంచాయతీ పరిధిలోని తలుపుల 1-2-3 సచివాలయలలో పనిచేస్తున్న దాదాపు 35 మంది వాలంటీర్లు తలుపుల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డీకే బాబు ఆధ్వర్యంలో తలుపుల వైసీపీ మండల కన్వీనర్ డిపి.ఫయాజ్ సారధ్యంలో, వలంటీర్లందురు ఒకేసారి రాజీనామాలను తలుపుల ఎంపీడీవోకి సమర్పించారు. ఈ సంధర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ జగనన్న గెలుపే లక్ష్యంగా అడుగులు వేయడానికి తమందురు రాజీనామా చేస్తున్నామని చెప్పారు. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే తమకు మంచి భవిష్యత్తు ఉంటుందని తాము జగనన్న నే నమ్ముతామని వలంటీర్‌లు తెలిపారు.

వైసీపీ తీర్థం పుచ్చుకున్న బీజేపీ మండల కన్వీనర్

విశాలాంధ్ర-పరిగి: పెనుగొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త ఆధ్వర్యంలో పరిగి భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ వాల్మీకి బద్రి, పలువురు బిజెపి నాయకులు బీజేపీ వీడివైసీపీలో చేరారు. బద్రి మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్‌ని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించ డానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మంత్రి, పెనుగొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ భర్త ఉషశ్రీ చరణ్ వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సంక్షేమ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది : ఎమ్మెల్యే కేతిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: సంక్షేమ ప్రభుత్వానికి పేద ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో పట్టణం లోని 9, 34వ వార్డుల నుండి 419 కుటుంబాలు టిడిపి నుండి వైఎస్సార్సీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లపాటు నవరత్నాల పథకాలతో పేద ప్రజలకు అందించిన సంక్షేమముతో నాడు పేద ప్రజలు ఎంతో తృప్తిని పొందుతున్నారని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పేద ప్రజలే స్టార్ క్యాంపనర్లుగా నిలిచి అఖండ విజయాన్ని అందిస్తారని తెలిపారు. 9వ వార్డ్ కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో 34వ వార్డు ఇన్చార్జి బాలన్ గోపాల్ కౌన్సిలర్ బాలమ్మ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఇందుకు వారందరిపి అభినందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో విప్లవాత్మక మార్పులు తేవడం జరిగిందని నాడు, నేడు ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేసి, జగనన్న విద్యా వసతి దీవెనల ద్వారా ఉన్నత చదువులను పేదలకు అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. వార్డు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

అట్టహాసంగా టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పల్లె కుటుంబ నామినేషన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గ టీడీపి ఉమ్మడి కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తోపాటు యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు వేర్వేరుగా నామినేషన్ పత్రాలను సమర్పించారు. గురువారం టీడీపీ ఉమ్మడి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వేలాది మంది ప్రజలు,టీడీపీ,జన సేన, బీజేపీ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వచ్చారు. దీంతో పుట్టపర్తి నగర పురవీదులన్ని పసుపు జెండాలు, జన సేన, బీజేపీ జెండాలతో రెప రెప లాడాయి. టీడీపీ నామినేషన్ కార్యక్రమంతో పుట్టపర్తి నగరమంతా పసుపు మయమైంది. ముందుగా నామినేషన్ కార్యక్రమానికి నిర్ణయించిన కాలంలో ఉదయం 10.45 గంటలకు విచ్చేసిన టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ఎనుముల పల్లి గణేష్ సర్కిల్ లో వేలాది మంది టీడీపీ, జన సేన, బీజేపీ కార్యకర్తలు అభిమానులు పూల వర్షం కురిపిస్తూ పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. వేలాది మంది అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పుట్టపర్తికి తరలిరావడంతో ఎక్కడ చూసినా పుట్టపర్తి నగర వీధులన్నీ పసుపు మాయమయ్యాయి. నామినేషన్ పత్రాలను సమర్పించడానికి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తో పాటు హిందూపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అయన తనయుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో కలిసి పుట్టపర్తి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, అన్ని మండలాల మాజీ ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా సంఘాలు నాయకురాల్లు ముఖ్య నాయకులు మూడు పార్టీల కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

అలరించిన ఫెస్టివల్-2024 కార్యక్రమం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కమ్మల వాండ్లపల్లి వద్దగల భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ యూనివర్సిటీలో ఇన్నోవేషన్ ఫెస్టివల్-2024ను 18 ఏప్రిల్ 2024న జరుపుకుంది,ఈ కార్యక్రమాలను అలరించేలా పెద్ద ఎత్తున నిర్వహించారు. గురువారం నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం నుండి నిపుణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ సి రనడే, డైరెక్టర్, ఎన్ఐఎఫ్, డాక్టర్ వివేక్ కుమార్, సైంటిస్ట్ ఎఫ్ఎన్ఐ ఎఫ్, డాక్టర్ ఆర్కే రవికుమార్, శాస్త్రవేత్త ఈఎన్ఐఎఫ్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బినీషా పయత్తటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. భరత్ లాల్ మీనా, చైర్మన్, డాక్టర్ రూపా వాసుదేవన్, ఛాన్సలర్, దూరదృష్టి గల వ్యవస్థాపకులు భవిష్యత్ తరాలకు బాటలు వేశారు. ఈ బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీతో ఇన్నోవేషన్‌ల హబ్‌గా, వేగంగా మారడానికి సిద్ధంగా ఉందన్నారు,డాక్టర్ బిలిగి ఎస్ఎస్ వైస్ ఛాన్సలర్, డాక్టర్ నాగజ్యోతి, ప్రో వీసీ విద్యావేత్తలు ఆవిష్కరణల కోసం ఉత్తమ పద్ధతులను అవలంబించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకు మద్దతుగా నిలబడుదాం

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్రంలోని నిరుపేదల పిల్లల భవిష్యత్తుతో పాటు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతూ ఆయనకు అండగా నిలబడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కు మద్దతుగా తనయుడు బి.ఎస్ అఖిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం పట్టణంలోని 32 వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రెండవ సారి గెలిపించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వంలో 600 హామీలు ఇచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు వారి కూటమికి అవకాశం ఇస్తే మరోసారి మోస పోతారని పట్టణ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన జగనన్న గెలిపించడానికి వచ్చే నెల 13న ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి రెండోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.రాఘవేంద్ర, మహబూబ్ బేగ్, ఇబ్రహీం, ఇర్షాద్, అహమ్మద్, షకీల్, అంజాద్, అల్తాఫ్, రమేష్, అమనుల్లా, బాబాజాన్, నిసార్, బాబా, నల్లబల్లె శివ శంకర్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 37వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి, వారితోపాటు పట్టణ ప్రముఖులు డాక్టర్ వెంగల్రెడ్డి, రిటైర్డ్ మిలటరీ రమణారెడ్డి, చంద్ర, ఓబుల్ రెడ్డి, రామచంద్ర నాయుడు, నారాయణ స్వామి, ఓబులేసు, సురేష్, వెంకటేష్, శ్రీరాములు, కుమార్ తదితరులు వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి జనసేన పార్టీలోకి చేరారు. వీరందరికి చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ కండువా గప్పి ఘనంగా ఆహ్వానించారు. తదుపరి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ను అత్యధిక ఓట్లతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని వారు తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ యొక్క ఆలోచన విధానాలు మాకు నచ్చడం వల్లనే జనసేన పార్టీలో చేరినట్లు పార్టీ అభ్యర్థులు తెలిపారు. చిలక మధుసూదన్ రెడ్డి దగ్గర తాము పని చేస్తే సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని వారు తెలిపారు.

ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ను గెలిపించండి: పట్టణంలోని 27 వ, 28వ వార్డులలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొని ఇంటింటా తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. వందలాదిమంది టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఐక్యమత్యంతో తమ ప్రచారాన్ని కొనసాగిస్తూ కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు.

వైసీపీ సీనియర్ నాయకులు బీజేపీలో చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, దివంగత నేత కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి అనుచరులు గిర్రాజు నగేష్ పట్టణంలోని పుట్లమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన సభలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ గిర్రాజు నగేష్ కు పార్టీ కండువాగప్పి ఘనంగా ఆహ్వానించారు. పట్టణములో గతంలో గిర్రాజ నగేష్ చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం గిర్రాజు నగేష్ మాట్లాడుతూ వైసీపీని వదిలి మంచి బాటలో నడుస్తున్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్తి కుమారి యాదవ్ ఆధ్వర్యంలో తాను చేరడం నిజంగా నా అదృష్టం అని తెలిపారు. పార్టీ అభివృద్ధికి, సత్య కుమార్ యాదవ్ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తన వంతుగా కృషి ఎల్లప్పుడూ చేస్తానని తెలిపారు. గత 50 సంవత్సరాలుగా బీసీ అభ్యర్థి లేకపోవడం, నేడు ధర్మవరం నియోజకవర్గంలో బీసీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ నిలపడటం గర్వించదగ్గ విషయమని తెలిపారు. జయశ్రీ, సిల్క్ హౌస్ అధ్యక్షులు గిర్రాజు రవి, పళ్లెం వేణుగోపాల్, కోటం ఆనంద్, ఎక్స్ ఎమ్మెల్యే కదిరి పార్థసారథి, కంచం లీలావతి, కోనేటి వెంకటేష్, గిర్రాజు పద్మనాభం, మెటికల కుళ్లాయప్ప, గూడూరు వెంకటేష్, గిర్రాజు సంపత్ పాల్గొన్నారు.

మెటికలు కూల్చివేయడం దారుణం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని చంద్రబాబు నగర్‌కు చెందిన కోళ్ల మొరం కేశవరెడ్డి, కోళ్ల మొరం చెన్నారెడ్డిలు తమ ఇంటి వద్ద గల మెటికలను అనవసరంగా మున్సిపల్ అధికారులు తొలగించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ ఒత్తిళ్లకు తలగి మున్సిపల్ అధికారులు నిర్మాణములో ఉన్నటువంటి మా ఇంటి దగ్గర మెటికలు కూల్చివేయడం సరి అయిన పద్ధతి కాదని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినా కూడా అధికార పార్టీలో కొందరు నాయకులు ఈ విధంగా చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వకుండానే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలిపారు. ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చే లోపే వెటికలు తొలగించడం న్యాయమా అని వారు ప్రశ్నించారు. వీరి అరాచకాలు కు ముగింపు పలికే రోజులు దగ్గర ఉన్నాయని తెలిపారు. బాధితులు అధికారులకు శాపదార్థాలు కూడా పెట్టారు.

వైసీపీ అభ్యర్థిని గెలిపించండి..

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీధర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే బామ్మర్ది రాఘవరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఇరగలపల్లి, వంగంపల్లి, నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో ప్రతి ఇంటర్ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పార్టీలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించమన్నారు. ఇళ్ల వద్దకే వృద్ధులకు దివ్యాంగులకు వితంతువులకు పింఛన్లను వాలంటరీల ద్వారా పంపిణీ చేశామన్నారు. గ్రామాల్లో సచివాలయాలు నెలకొని ప్రజలకు మెరుగైన సేవలందించామన్నారు. కావున మరొకసారి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, అగ్రి అడ్వైజర్ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, నాగభూషణ, సూరి, అశోక్ రెడ్డి శ్రీనివాసులు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు బాల, బాలికల ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక కావడం జరిగిందని ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఏప్రిల్ 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు కృష్ణాజిల్లా నూజివీడు పట్టణంలో జరిగే తొమ్మిదవ జూనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. బాస్కెట్బాల్ ఎంపికైన వారిలో నిఖ్య, సల్మా, కిరణ్మయి అనే బాలికలు, బాలుర విభాగంలో తరుణ్ అని, మొత్తం మీద ధర్మారం పట్టణానికి చెందిన నలుగురు బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల జయచంద్ర రెడ్డి తో పాటు అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదాయత్తుల్ల, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు.

అఖండ మోజార్టీతో గోనగుంట్లను గెలిపించండి..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గోనుగుంట్ల సూర్య నారా యణ అనుచరులు ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ పట్టణంలో భారీజన సందోహం మధ్య ఎన్నికల ప్రచారం ప్రతి ఇంటికి వెళ్ళి మన ముదిగుబ్బ పట్టణంలో గతంలో అభివృద్ధి చేసింది గోనుగుంట్ల సూర్యనారయనేనని, మీ మద్దతు తెలియ జేయలని, వచ్చే ఎన్నికలలో ఓటు వేసి వేయించి అఖండ మోజార్టీతో గోనగుంట్లను గెలిపించాలని ఆయన అనుచరులు కోరారు. అదే విధంగ సూరి ఎమ్మెల్యే అయిన వెంటనే ముదిగుబ్బ పట్టణంలో త్రాగునీరు సమస్య, రోడ్లు డ్రైనైజీ సమస్య, పరిష్కారిస్తారని ప్రజలకు తెలియజేసిన ఆయన అనుచరులు, కేతిరెడ్డిని ఓడించి, గోనగుంట్ల సూర్యనారాయణ గెలిపించాలని ఆయన అనుచరులు ప్రజలను కోరారు.

ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రమాదాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవగాహన కూడా ఎంతో అవసరమని ఫైర్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల్లో సందర్భంగా గురువారం ఐదవ రోజు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వాటర్ డెమో ద్వారా తెలియజేయడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఆరిపే పద్ధతులు కూడా తెలపడం జరిగిందన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన విధి విధానాలను తెలిపే కరపత్రాలను బ్రోచర్లను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అదేవిధంగా వ్యాపారస్తులు, ఇతర వాణిజ్య సంస్థలు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలను తీసుకుంటూ, రాత్రిపూట దుకాణంలో ఉండే విద్యుత్తును ఆఫ్ చేసి తాళాలు వేసుకొని వెళ్లాలని ప్రతి ఒక్కరూ అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, యాజమాన్యం, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 19, ఏప్రిల్ 2024

రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి జరుగుతోంది : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర - తనకల్లు: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి జరుగుతొందని జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి మరోసారి ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని గేమే నాయక్ తాండ పంచాయతీలో స్థానిక నాయకులు నీలకంతారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్‌ను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ఐదేళ్ల జగనన్నపాలనలో చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారాన్ని కొనసాగించినారు. వైయస్సార్సీపి పాలనలో నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించ మని గర్వంగా చెప్పే ప్రభుత్వం వైసీపీ అని అదే టిడిపి ప్రజలకు ఏమి చేసిందో చెప్పుకోవడానికి ఏమీ లేక వైసీపీ ప్రభుత్వంపై, వైసీపీ నాయకులపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం చేసిందే మాత్రమే చెప్తామని చెప్పిందే చేసి చూపిస్తామని రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓట్లును ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహమ్మద్‌కు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మండలంలోని పలువురు నాయకులు కలిసి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, కదిరి జెడ్పిటిసి భుక్యా రాధాకృష్ణ నాయక్, మండల కన్వీనర్ మధుసూదనరెడ్డి, సీనియర్ నాయకుడు కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ గోపాల్ నాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జవహరుద్దీన్, అగ్రి బోర్డు చైర్మన్ కొండ మల్లికార్జున, యువ పారిశ్రామికవేత్త ఎం.జి రెడ్డి, అశోక్ వర్ధన్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి సంజీవరెడ్డి, బైకు భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కొండకమర్ల ముస్తఫా, తబ్రేజ్ ,దొరస్వామి, జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి , మోహనరెడ్డి, హేమశేఖర్ రెడ్డి, రియాజ్, పూల శీన, లక్ష్మీపతి గోరంట్ల కుళ్లాయప్ప, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ నెల 22న గోరంట్లలో వడ్డెరల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-గోరంట్ల: ఈనెల 22 సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో పెనుకొండ నియోజకవర్గం వడ్డెర్ల ఆత్మీయ సమావేశం జరుగుతుందని వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోరంట్ల మండల వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచులు నిడిమామిడప్ప, బాలకృష్ణ, రవి మోహన్, వడ్డెర సంఘం నాయకులు గోరంట్ల నారాయణ స్వామి, బూదిలివాండ్లపల్లి రంగప్ప, వెంకటరమణపల్లి సీనప్ప, శ్రీనివాసులు, రఘు, పల్లపు మహేష్, ఆనంద్, బేల్దారి రామంజి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 వ తేదీన గోరంట్ల మండల కేంద్రంలో జరిగే వడ్డెర ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ హిందూపురం పార్లమెంట్ ఎన్డిఏ అభ్యర్థి బికే పార్థసారథిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పెనుకొండ నియోజకవర్గం లోని పెనుకొండ, గోరంట్ల, రొద్దం, సోమందేపల్లి, పరిగి మండలాల నుంచి పెద్ద ఎత్తున వడ్డెర సోదరులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక

విశాలాంధ్ర-శింగనమల: మండలం ఉల్లికల్లు గ్రామంలో గడపగడపకు వైసీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో టీడీపీ నుండి వైసీపీలోకి పాలకుల జయరాం కుటుంబం చేరారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువా వేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన సంక్షేమం అభివృద్ధిని చూసి ఆకర్షితులై, రానున్న ఎన్నికలలో మరింత అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో వైసీపీలోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పయ్యావుల కేశవ్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గురువారం విడ పనకల్లు మండలంలో చీకలగురికి, ఉండ బండ, గాజుల మల్లాపురం, పాల్తూరు, హావలిగి, కరకముక్కల, మాలాపురం, గ్రామాల్లో రోడ్ షో ద్వారా విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు గురించి కరపత్రాలు ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే వదిన తోపుదుర్తి శైలజ, వైసిపి సీనియర్ నాయకురాలు గంగుల భానుమతి కోరారు. మండలంలోని పంగల్ రోడ్డు, అనంత టౌన్ షిప్ లో గురువారం స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా, మాజీ మంత్రి పరిటాల సునీత గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నా రాప్తాడు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేశారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని, హిందూపురం ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల ఇంచార్జ్ చిత్రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

సంపాదన మీద ద్యాస లేదు.. సేవకుడిగా పని చేస్తా : అభ్యర్థి ఈరలక్కప్ప

విశాలాంధ్ర - అగళి : నాకు సంపాదన మీద ద్యాస లేదని, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కరించడానికి కృషి చేసి సేవకుడిగా పని చేస్తానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. దినసరి కూలీ చేసే వాడిని ప్రజల కష్టాలు బాగా తెలుసు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని, మీ విలువైన ఓటుతో తనను ఆశీర్వదించాలని మడకశిర వైయస్సార్సీపీ కాంగ్రెస్ అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజలను కోరారు. మండల పరిధిలోని హల్లికెర గ్రామంలో గురువారం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. హల్లికె ర, లక్ష్మీపురం, గొల్ల హట్టి, బీరనపల్లి, ముత్తేపల్లి, దొక్కల పల్లి, గ్యారగొండనపల్లి, నరసాంభూది, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హల్లికె ర గ్రామంలో సర్పంచ్ ముద్ద రాజు మాట్లాడుతూ తమ గ్రామానికి దశాబ్ద కాలంగా రోడ్డు,ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని,చెరువులను కృష్ణ నీటితో నింపాలని, ఇంకనూ వైఎస్ఆర్ చేయూత డబ్బులు జమ కాలేదని ఈరలక్కప్పకు విన్నవించారు. పార్టీ అధికారంలోకి రాగానే మీ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు ఈరలక్క ప్ప హామీ ఇచ్చారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని అందుకు ప్రతి ఒక్కరూ వైకాపా కు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిక కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగే గౌడ్, ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రీ హేమంత్ రాజు, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సర్పంచులు ముద్ద రాజు, శివకుమార్, హనుమంతరాయప్ప, సరస్వతి వెంకటస్వామి, మంజులా నటరాజ్, ఎంపీటీసీలు సతీష్, కదిరేపల్లి మంజునాథ్, గిరీష్ గౌడ, మైలారప్ప, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కండువా కప్పుకున్న ప్రముఖ వైసీపీ నాయకుడు

విశాలాంధ్ర- ఓడీ చెరువు రూరల్: మండలంలోని కొండకమర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వైసీపీ నాయకుడు,, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుళ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఎద్దుల ప్రమోద్ రెడ్డి, అతని తమ్ముడు మహేశ్వర్ రెడ్డి, ఓడీ చెరువు మండలంలో బలమైన నాయకునిగా గుర్తింపు పొందాడు. ఇతని కుటుంబం సుదీర్ఘకాలంగా బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచింది. నేటికీ వీరి భూములను ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన నిరుపేద రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారు. వీరు కొండకమర్ల ప్రాంతంలో పెద్ద భూస్వాముల రైతులుగా గుర్తింపు పొందారు. కాగా గురువారం ప్రమోద్ అతని అనుచర వర్గం పల్లె సింధూర రెడ్డి నామినేషన్‌కు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రమోద్ రాకతో టీడీపీ మరింత శక్తివంతంగా తయారైంది అన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 15 కుటుంబాలు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని లక్షుంపల్లి గ్రామంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నియోజకవర్గ నాయకులు వీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో 15 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ కండువాలు గురువారం కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలు బాగుపడతారన్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టీడీపీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. టీడీపీలోకి చేరిన వారిలో వైసీపీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ మెంబర్ శాంతిరెడ్డి, కరటి కొండ శివ, చితంబరి వెంకట్రాముడు, రమేష్, మహేష్, హరి, లక్ష్మయ్య, గఫూర్, గోకారి, కంబగిరి, అశోక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగేందర్ రెడ్డి, చిరంజీవి, సాయి, రామ్మోహన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

27 మంది వలంటీర్లు రాజీనామా..

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని 147 మంది గ్రామ వలంటీర్లు ఉండగా గురువారం 27 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు పింఛన్‌లను ప్రతినెల అర్హులైన లబ్ధిదారులకుపంపిణీ చేయడం జరుగుతుందని, అయితే టీడీపీ నాయకులు చేస్తున్న కుట్ర రాజకీయాల వల్ల ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ వలంటీర్లు నెలవారి పెన్షన్లను పంపిణీ చేయరాదని, తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పక్కన పెట్టడంతో తాము మనోవేదనకు గురై రాజీనామా చేయడం జరిగిందన్నారు. గోరంట్ల పంచాయతీ పరిధిలో 147 మంది గ్రామ వలంటీర్లు ఉండగా మొదటి విడతగా 27 మంది రాజీనామా చేయడం జరిగిందని, మిగిలిన వారు కూడా రాజీనామా చేయడం జరుగుతుందన్నారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌కు గ్రామ వలంటీర్లు అందజేశారు.

కలిసికట్టుగా పని చేసి టీడీపీని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-పామిడి : గుంతకల్లు పట్టణం ఏబీ ఫంక్షన్ హాల్ నందు టీడీపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి వర్యులు గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి గుంతకల్లు నియోజకవర్గం లో కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ని నారా చంద్రబాబు నాయుడుకి ఇద్దామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గనక ముఖ్యమంత్రి కాకపోతే రాష్ట్రం మరింత అప్పుల పాలు అవుతుంది అని అన్ని రకాల నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతాయని మళ్ళీ ఆ పొరపాటు మనం చేసుకోకుండా కచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి బాబుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ మైనారిటీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

35 మంది వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్, జిల్లా కురుబ సంఘం గౌరవ అధ్యక్షులు, నెమలివరం ఈశ్వరయ్య, యలక్కుంట్ల గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు నందమోహన్ రెడ్డి, వేపకుంట గ్రామానికి చెందిన గంగుల వెంకటరెడ్డి, తూముచర్ల గ్రామ సీనియర్ వైకాపా నాయకుడు యాతం జయరాములు, కనగానపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అంకే వెంకట్రాముడు, వారి వారి సహచర నాయకులతో కలసి అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, మండల టీడీపీ నాయ కుల సమన్వయంతో, పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతమ్మ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరడం జరిగింది. బిల్లే ఈశ్వరయ్య, నందమోహన్ రెడ్డి, గంగుల వెంకట రెడ్డి, యాతం జయరాములు, అంకే వెంకట్రాముడు తో పాటు వారి సహచరులైన బిల్లే నగేష్, బిల్లే నరేంద్ర, బిల్లే ఆదినారాయణ, బిల్లే గంగాధర, బిల్లే నంద కుమార్, బిల్లే నారాయణ స్వామి, వాల్మీకి వెంకట్రాముడు, బిల్లే గణేష్, చెంద్రాయుడు, ఎం.గణేష్, శ్రీనాథ్ రెడ్డి, ఆనంద్, కుంపటి రామన్న, కదిరిప్ప మాధవరాజు, బేల్దారి రామ చంద్ర, పూజారి విశ్వేశ్వర, అంకే లక్ష్మన్న, సాకే రమేష్, సాకే నాగేంద్ర, ఎస్సి బాలరాజు, గూనిపల్లి చంద్రాయుడు, అశోక్, వేణుగోపాల్, సాకే చంద్ర మోహన్, మారూరు నాగరాజు, మాధవ రాజు తదితరులు వైసీపీ నుంచి టీడీపీలో చేరడం జరిగింది.

ఆరుగురు వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర - అగళి : మండలంలోని హల్లికేర గ్రామసచివాలయం లో పరిధిలో పనిచేస్తున్న 6 మంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓకు అందజేశారు. ఎన్నికల్లో వైసీపీకి ప్రచారం చేయడానికే రాజీనామా చేసినట్లు వలంటీర్లు వెల్లడించారు.

అభివృద్ధిని చూసి వైసీపీని మరోసారి ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని తాను నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. విడపనకల్లు మండలం చీకులగురికి, కొట్టాలపల్లి గ్రామాల్లో గురువారం విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సుపరిపాలన అందిస్తుంటే మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కై దోచుకోవడానికి చూస్తున్నాయని మండిపడ్డారు. వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకే ప్రజల కష్టాలు తొలగాయని వివరించారు. 3.లక్షల 70 వేల కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లలో నేరుగా జమ చేసారని చెప్పారు. ఒక్క చీకులగురికి గ్రామానికే ఈ నాలుగేళ్ళలో 25 కోట్ల రూపాయలు లబ్ది కలిగిందని వెల్లడించారు. సీఎం జగన్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, అనేక గ్రామాలకు రోడ్లు నిర్మించామని చెప్పారు. మీకు మంచి జరిగివుంటేనే ఓటు వేయండని అడిగిన ఏకైక నాయకులు దేశంలోనే జగన్ ఒక్కరే అన్నారు.ప్రజలు కూడా అన్నింటినీ చూడాలని నాడు రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిన చంద్రబాబు కావాలో లేక మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను 99 శాతం అమలు చేసిన జగన్ కావాలో నిర్ణయించుకోవాలని కోరారు. తర్వాత ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ఎంపీ అభ్యర్థి గా శంకర్ నారాయణను ఆశీర్వదించాలని విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టీడీపీ అభ్యర్థి సవిత

విశాలాంధ్ర-సోమందేపల్లి: రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి చెందాలంటే టీడీసీ అధినేత చంద్ర బాబు నాయుడుతోనే సాధ్య మని పెనుకొండ నియో జకవర్గం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ అన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలోని ద్వారకమైన రాంబాబు కొట్టాల నందు గురువారం సవితమ్మ స్థానిక టీడీపీ నాయకుతో కలిసి ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఇంటికి వెళ్లి టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో గల సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి తెలియ జేశారు. వైసిపి పార్టీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలయిందని, ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చివరి చాన్స్‌తో ఇంటికి వెళ్లి పతాడని ఎద్దేవా చేశారు. చేనేతలకు నిలయంగా ఉన్న సోమందేపల్లి లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేల మందికి చేనేత ముడి సరుకులకు వేతనం చెల్లించారని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నేతన్న నేస్తం కేవలం వందల మందికి కల్పించడం లేదని పేర్కొన్నారు. టీడీపీ ఏర్పడిన వెంటనే చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గా ల కు 500 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం సవితమ్మ చేనేత కార్మికులకు అండగా తానే మగ్గం నేశారు. తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కన్వీనర్ సిద్దు లింగప్ప, చంద్ర, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ బాబయ్య, అమర్నాథ్ యాదవ్, లక్ష్మన్న, మాకే చెరువు సర్పంచ్ నరసింహులు, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, ఆనంద్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

విశాలాంధ్ర-రొళ్ల: టీడీపీ గెలుపు కోసం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సైనికుల పరిచయాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్.సునీల్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గుడ్డగురికి వన్నప్పపాళ్యం దాసప్పపాళ్యం అలుపనపల్లి దొడ్డేరి వన్నార్లహల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శంఖారావంలో మరింత వేగం పెంచాలన్నారు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేయలన్నారు. మడకశిర నియోజకవర్గం అలాగే హిందూపురం పార్లమెంట్ స్థానాల్లో పసుపు జెండా ఎగరాలన్నారు. వైసీపీ పాలనకు చిమరగీతం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చేది కూటమి ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే ఏకైక నాయకుడు చంద్రబాబె అన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ ను ఎంపీగా బి.కే పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూరిటి-భవిష్యత్ గ్యారెంటీ పథకాలు మహిళలకు వరం లాంటిదని ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామాల్లో మహిళలు హరతులతో స్వాగతం పలికారు వారు ఇంటికి వెళ్లి బాబు సూరిటి భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ మెనీపెస్టోపథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, రాష్ట్ర వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వి.యం పాండురంగప్ప,తెదేపా జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్,ఐ టిడిపి జగదీష్,సీనియర్ నాయకులు రంగారెడ్డి,సాదరి నరసప్ప,మూర్తి నారాయణప్ప,హనుమంతే గౌడ్ గుడ్డుగురికి మారుతీ,గొట్టుగురికి శ్రీనివాస్ రియాజ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.